# Condolence Meeting on the demise of Dr.T.Maneppa, Assistant Professor, Dept of Folklore and Tribal Studies, Dravidian University

## డా.టి.మణెప్ప మృతికి సంతాపం

**తేది:27.10.2020**

ద్రావిడ విశ్వవిద్యాలయం జానపద మరియు గిరిజన అధ్యయన శాఖలో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా విధులు నిర్వహిస్తున్న డా.టి.మణెప్ప 24.10.2020 శనివారం మృతి చెందారు. ఆయన మృతి పట్ల మంగళవారం వర్సిటీలో సంతాప సభను నిర్వహించారు. ఈ సందర్భంగా వర్సిటీ ఇన్‌చార్జ్ వైస్-ఛాన్సలర్ ఆచార్య టి.అనురాధ, ఇన్‌చార్జ్ రిజిస్ట్రార్ ఆచార్య ఎన్.సుశీలలు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

ఈ సందర్భంగా వీసీ ఆచార్య టి.అనురాధ మాట్లాడుతూ... మంచి భవిష్యత్తు ఉన్న అధ్యాపకుడు డా.టి.మణెప్ప అనారోగ్య కారణంగా మరణించడం విషాదమని, ఇది వర్సిటీకి తీరని లోటని అన్నారు. డా.టి.మణెప్ప వర్సిటీ కల్చరల్ కోఆర్డినేటర్‌గా విద్యార్థులకు మంచి శిక్షణను ఇచ్చి ప్రోత్సహించారన్నారు. వర్సిటీ తరపున డా.టి.మణెప్ప కుటుంబాన్ని ఆదుకుంటామని హామీ ఇచ్చారు. వర్సిటీలోని ఉద్యోగులందరూ ఆరోగ్యంపై శ్రద్ధ చూపాలని సూచించారు. ఆయన మృతికి సంతాపంగా వర్సిటీలో మంగళవారం కార్యకలాపాలను రద్దు చేస్తున్నట్లు ప్రకటించారు.

అనంతరం ఆయన మృతి పట్ల వర్సిటీ బోధన, బోధనేతర, పరిశోధక విద్యార్థులు, విద్యార్థినీ విద్యార్థులు రెండు నిముషాల పాటు మౌనం పాటించి ఆయన ఆత్మకు శాంతి కలగాలని కోరారు. అదేవిధంగా బోధన, బోధనేర సిబ్బంది, పరిశోధక విద్యార్థులు డా.టి.మణెప్పతో ఉన్న అనుబంధాన్ని గుర్తు చేశారు.

ఈ కార్యక్రమంలో వర్సిటీ రిజిస్ట్రార్ ఆచార్య ఎన్.సుశీల, డీన్ అకడమిక్ అఫైర్స్ ఆచార్య డి.శ్రీనివాసకుమార్, స్కూల్ ఆఫ్ హ్యూమన్ అండ్ సోషల్ సైన్సెస్ డీన్ ఆచార్య అంబేద్కర్, జానపద అధ్యయన విభాగాధిపతి ఆచార్య ఎమ్.ఎన్.వెంకటేశ, బోధన, బోధనేతర సిబ్బంది, పరిశోధక, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.







